# ఆదర్శాలు అనుభవాలు

సాగర్ ఎమ్మే చదువుతున్న విద్యార్థి.

ఆదర్శాలకోసం ప్రాణాల నర్పించటానికైనా సిద్ధపడే వయస్సు, మనస్సు గల వ్యక్తి.

మంచి సాహిత్యం చదివి, మంచి స్నేహితులతో కలిసి తిరిగి, జీవితాన్నిగురించి, మనుష్యులను గురించి కొన్ని విచిత్రమైన, న్యాయబద్ధమైన నమ్మకాల నేర్పరచుకోవటానికి ప్రయత్నిస్తున్న యువకుడు సాగర్.

ఆర్థికంగా, సాంఘికంగా మనుషులలో స్థూలంగా రెండు వర్ణాలున్నాయనీ, అందులో ఒకటి బలమైన వర్గం, మరొకటి బలహీనమైన వర్గం అనీ, బలమైన వర్గం ఎప్పుడూ బలహీన వర్గాలను దోచుకుంటూ వాళ్ళని అణగద్రొక్కటానికి ప్రయత్నిస్తుందనీ, అందువల్ల మానవతా దృక్పథం గల ఏ వ్యక్తి అయినా అవసరం వచ్చినప్పుడల్లా బలహీన వర్గాలను సమర్థించాలనీ, వారికి న్యాయం చేకూర్చటానికి ప్రయత్నించాలనీ అతని ఉద్దేశ్యం.

అందుకే ఆర్థికంగా దోచుకోబడుతున్న పేదవాళ్లకు, ఆర్థికంగాను, సాంఘికంగాను కూడా వెనకబడిఉన్న బలహీన వర్గాలకు, సాంఘికంగా వెనకబడివున్న స్త్రీలకు అతని హృదయంలో మృదువైన స్థానం వుంది. అవకాశం వచ్చినప్పుడల్లా వారికి జరుగుతున్న అన్యాయాలను తీవ్రంగా నిరసించటం, వారిని సమర్థిస్తూ మాట్లాడటం చేసేవాడు.

కాని కాలం గడుస్తున్నకొలదీ తాను ఏ వ్యక్తులనైతే సమర్థిస్తూ వాళ్లకి న్యాయం చేకూరాలని తపించిపోతున్నాడో ఆ వ్యక్తుల లోనే ఎన్నో దుర్మార్గపు లక్షణాలు, క్షమార్హం కాని గుణాలు కనిపించేసరికి తల్లడిల్లి పోయేడు సాగర్. ఎవరిని ప్రేమించటం తన కర్తవ్యం, జీవితలక్ష్యం, మానవత్వం - అన్నీ - అని భావించేడో వాళ్ళే ఎంతో క్రూరంగా అసహ్యంగా ప్రవర్తించటంచూసి ఏం చెయ్యాలో తోచలేదు సాగర్‌కి.

ఉదాహరణకి వెనకబడిన జాతులవారికి ప్రభుత్వం విద్యాసంస్థలలో రిజర్వేషన్లు ఇవ్వటం, వారికి స్కాలర్‌షిప్పులిచ్చి ఆర్థికంగా కూడా సహాయం చెయ్యటం ఎంతో సమంజసంగా కనిపించింది సాగర్‌కి.

కాని కొందరు వ్యక్తులు ఆ అవకాశాలను ఎలా దుర్వినియోగ పరస్తున్నారో అనుభవపూర్వకంగా తెలుసుకున్నాక అసలు వారికి అవకాశాలివ్వటమే తప్పేమోనని ఆలోచించే పరిస్థితికి వచ్చేడు.

సాగర్ క్లాస్‌మేట్ సుదర్శన్. అతనప్పటికే ఐదు ఎమ్మేలు చేసేడు. ఆరవ ఎమ్మే సాగర్‌తో కలిసి చేస్తున్నాడు. కారణం ఏమిటో అని ఆరా తీస్తే తెలిసిందేమంటే - స్కాలర్‌షిప్పు కోసం అతను ఇలా వీలున్నన్ని ఎమ్మేలు చేస్తున్నాడట. ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్పు డబ్బుతో ఖరీదైన బట్టలు కట్టించుకుని, సిగరెట్లు తాగుతూ జల్సాగా కాలక్షేపం చేస్తూండటంవల్ల ఎమ్మే లోనూ అతను థర్డుక్లాసులోనే ప్యాసయ్యేడు. అదే సబ్జక్టును మరల చదివితే స్కాలర్‌షిప్పు దొరకదు గనుక సబ్జక్టును మార్చి మరల విద్యార్థిగా యూనివర్సిటీలో ప్రవేశించటం ప్రారంభించేడు.

తమకి ప్రొఫెసరుగా ఉండవలసిన వయస్సులోని వ్యక్తి తన క్లాస్‌మేటు కావటం -- అందునా దానికి కారణం స్కాలర్‌షిప్పు కావటం - సాగర్‌కి ఆశ్చర్యంతోపాటు, అసహ్యాన్ని, కోపాన్నికూడా కలిగించింది.

స్కాలర్‌షిప్పు యిచ్చే వ్యవధినిగురించి, విద్యార్థియొక్క వయోపరిమితిని గురించి సరియైన రూల్సు లేకపోవటంవల్ల సదుద్దేశ్యంతో ప్రభుత్వ మిస్తున్న ఆర్థిక సహాయాన్ని సుదర్శన్‌వంటి స్వార్థపరులు దుర్వినియోగ పరస్తుంటే యువకుడిగా తన కర్తవ్యం యేమిటి? వెనకబడిన జాతులకు విద్యా ఉద్యోగ విషయాల్లో ప్రభుత్వం ఉదారంగా ఉండాలన్న ఆదర్శాన్ని బలపర్చటమా? లేక సుదర్శన్ వంటి వేలాది విద్యార్థులవల్ల ఎంతోమందికి లభించవలసిన అవకాశాలు వృధా అయిపోతున్నాయని ఆ ఆదర్శాన్ని నిరసించటమా? ఎటూ తేల్చుకోలేక పోయేడు సాగర్.

అలాగే రిక్షావాళ్ళను గురించి, ముష్టివాళ్లను గురించి ఎంతో సానుభూతిగా ఆలోచించే సాగర్‌కి తరచు వాళ్ల ప్రవర్తన కొరడా దెబ్బలా చెళ్ళున తగిలి అతని నాలోచింపజేసేది.

ఓసారి ఆరేళ్ల పిల్లవాడు బస్టాపులో నిల్చుండగా అతని దగ్గరకువచ్చి ''బాబూ! నీ కాల్మొక్కుతా. ధర్మంచెయ్యిబాబూ!'' అంటూ కాళ్ల మీద పడ్డాడు.

అమాయకంగా ఉన్న ఆ పిల్లాడికళ్ళూ, పాలుగారుతున్న బుగ్గలుచూసి అంత పసివయసులోనే అడుక్కుతినే గతి పట్టిన అతని దుస్థితికి విచారిస్తూ జేబులో చెయ్యి పెట్టేడు సాగర్.

ఒక రూపాయి నోటుతప్ప మరేం తగల్లేదు. ''చిల్లర లేదురా అబ్బీ'' అన్నాడు.

''నేను తెస్తాను సార్. ఆ పాన్ దుకాణం దగ్గర'' అంటూ వందగజాల దూరంలో వున్న పాన్‌షాపువైపు చూపించేడు చేతిని ఆ కుర్రవాడు.

సరే తెమ్మని ఆ కుర్రాడిచేతిలో రూపాయ నోటు పెట్టేడు సాగర్.

నోటందుకుని మెరుపులా దూసుకు పొయ్యేడు కుర్రవాడు. కాని చిత్రం! పాన్ దుకాణం దగ్గర ఆ కుర్రాడు ఆగలేదు. వేగంగా వెనక్కి తిరిగి చూడకుండా అదేపరుగు.

సాగర్ పరిస్థితిని అర్థంచేసుకునే లోగానే కుర్రవాడు కనుమరుగైపోయేడు.

ముక్కుపచ్చలారని ఆ పసివాడిలో అంతటి మోసపుబుద్ధి వుంటుందని ఊహించను కూడా ఊహించలేని సాగర్ ఆ సంఘటనతో నిరుత్తరుడైనాడు.

కాసేపయినాక తను ఒక కుర్రవాడి చేతిలో 'ఫూల్' అయ్యినందుకు నవ్వొచ్చింది.

కాని ఎంతోసేపు తననిచూసి నవ్వుకోలేకపోయేడు సాగర్. ఎందుకంటే యిప్పుడతని

పరిమళా సోమేశ్వర్

జేబులో బస్సు ఛార్జీలకు కూడా డబ్బు దు. రిక్షాలో వెళ్ళగలిగే దూరంకాదు తమ ల్లు. ఆటోలో వెళ్ళి డబ్బు ఖర్చుపెట్టగల సత కూడా లేదు తనకి. పైగా ఆటోలు ంత త్వరగా దొరకవుకూడా ఆ ప్రాంతంలో

ఇక చేసేదేంలేక నడవగలిగినంత రం నడిచి ఇల్లు మరో మైలుదూరం వు సగా రిక్షా చేసుకుని యింటికి చేరుకున్నాడ ఆ అనుభవాన్ని జన్మలో మర్చిపోలేదు సా ర్.

అలాగే ఒకే కుటుంబానికి చెందిన ుష్టి వాళ్ళు వేర్వేరుగా అతనిదగ్గర చేరి డ బ్బులు తీసుకుని (తమ కే సంబంధంలేదని పృూ) తరువాత కొద్ది దూరంపోయి కలిసి ంచు కోవటం. వయసులోని ఆడవాళ్ళు క దరు కావాలని పైటలుజార్చి మనిషిని తాకుత ్ంత దగ్గరగా నిలబడి కవ్విస్తూ పైసలడుక్కో టం. కాళ్ళూ కళ్ళూ వున్న వాళ్ళుకూడా అ నట్లు నటిస్తూ జాలిని, డబ్బును సంపాది టం అన్నీ చూసేక ముష్టివాళ్ళంటే జాలికి దులు అసహ్యం, చిరాకు యేర్పడినయ్ సా ర్లో.


రిక్షావాళ్ళతో కూడా చాలా చేదు అన వాలే కలిగినయ్ సాగర్ కి.

సాధారణంగా సమంజసమైన రే కన్న పదో ఇరవయ్యో పైసలు ఎక్కువగా ఇవ్వటం సాగర్ కి అలవాటు. ముఖ్యంగా రిక్షావాళ్ళు ముసలివాళ్ళయినట్లయితే రిక్షా దిగిన తరువాత మాట్లాడిన రేటుకన్న ఎక్కువ ఇచ్చేవాడు.


ఒక్కొక్కప్పుడు మరీ చిరిగిన బట్టలు కట్టుకున్న రిక్షావాళ్ళకు తన పాత చొక్కాలు, పాంటులు కూడా ఇచ్చేవాడు. అలాటి సాగర్ ని కూడ ఎంతోమంది రిక్షావాలాలు మోసంచేయాలని చూడటం అతనికి ఆశ్చర్యంతోపాటు బాధను కలిగించేది.

ఒకసారిజ్వరం వచ్చిరెండు ఫర్లాంగుల దూరంలోనున్న హాస్పిటలుకి వెళ్ళవలసివచ్చింది. ఎంతతీసుకున్నా పాతిక, ముప్పై పైసలకన్న ఎక్కువ తీసుకోడుగదా అన్న నమ్మకంతో కిరాయి మాట్లాడకుండానే రిక్షా ఎక్కి కూర్చుని హాస్పిటలుకి పోనీయమన్నాడు.

హాస్పిటలుదగ్గర దిగగానే పావలా బిళ్ళ చేతిలో పెట్టేడు సాగర్. ఆ నాణెంవంక ఓసారి, సాగర్ ముఖంవంక ఓసారి పురుగుల్ని



సైన్స్ మాస్టారు:




చూసినట్లు చూపి "ఏందయ్యా యిది? ముష్టిస్తున్నట్లు పావలా ఇస్తావా? బలేవోడివిలే" అన్నాడు వెటకారంగా.

సాగర్‌కి చిన్నతనం వేసింది. మరో పది పైసల బిళ్ళ యిచ్చేడు.

"ఏందయ్యోయ్, ఏం నాటకాలాడుతున్నావ్? బారనా ఇయ్యి" అన్నాడు గద్దిస్తూ.

"ఏమిటి? బారనానా? ఇంత దగ్గర దూరానికి బారనానా" నోరు తడారిపోతుండగా అడిగేడు సాగర్.

"బారనా ఇయ్యలేనోడివి చారనాకి వచ్చేరిచ్చావోడిని ముందుగనే బేరం కుదుర్చుకుని ఎక్కాలి. అంత ఇయ్యలేనోడివి నా రిచ్చా ఎందుకెక్కావ్?" అనడిగేడు. అక్కడికేదో తనది మహారాజా రిక్షా అయినట్లు సాగర్‌వంటి సామాన్య మానవులు అలాటి రిక్షా ఎక్కటానికి అర్హులుకానట్లు మొహంపెట్టి.

చేసేదేంలేక బేరం చేయకుండా ఎక్కటం తనదే బుద్ధితక్కువ అని లెంపలేసుకుని బారనా యిచ్చి వదిలించుకున్నాడా రిక్షావాడిని.

మరోప్పుడైతే అంత ఎక్కువ డబ్బు అడిగినందుకు పట్టికోపమే వచ్చేదేమో కాని తాను జ్వర తీవ్రతలో ఉన్నట్లు తన ముఖం స్పష్టంగానే తెలుపుతోంది. తను మాట్లాడింది కూడా హాస్పిటలుకే. అది తెలిసికూడా కనీసపు దయాదాక్షిణ్యాలు లేకుండా ఆ రిక్షావాలా తనలోని మెతకతనాన్ని ఆధారంగా తీసుకుని తన దగ్గర పకీలా గుంజుకున్నాడా అని ఒకటే నపడ్డాడు చాలా రోజులవరకు.

కథలలో రిక్షావాళ్ళు చాలా అమాయకు నట్లు, రిక్షాలో ప్రయాణంచేసే సేఠ్‌జీలు తో బరువును రిక్షాలోపెట్టి చాలామారం ిడ్పించి యివ్వవలసిన దాంట్లో సగం ఓ్బులిచ్చి మహాక్రూరంగా ప్రవర్తించినట్లు వేడు సాగర్.

కాని కథల్లో చదివినంత అమాయకులు వాళ్ళల్లో ఎన్నడూ కనపడలేదు సాగర్‌కి. గా వాళ్ళెంతో 'కన్నింగ్'గా, ఎలా నాలుగు ఓ్బులు మోసంచేసి గుంజుకుందామా అన్న రణిలోనే కనపడ్డారు.

కాస్తంత దూరానికి కూడా రూపాయ వ్వందే రాననటం, ఒక్కోసారి ఒక ధరకి ఒప్పుకున్నట్లు కనపడి తీరా గమ్యం చేరినాక నేను అంతకన్న ఎక్కువ మాట్లాడేను" అని ాయించి డబ్బులు గుంజుకోవడం. ఒక్కొక్కరి వెళ్ళవలసిన స్థలాన్ని ఖచ్చితంగా ప్పినా, ఆ స్థలం ఇంకా అరమైలు ఉందన్న రనుండి "ఇంకా ఎంతదూరం పోవాల్యా? దిగు దిగు" అంటూ సతాయించటం, క్కప్పుడు జబర్దస్తీగా దించెయ్యటం. ొకొక్కప్పుడు చేరవలసినచోటు చేరుకున్నాక "ఇంతదూరం రావాలని ముందువ్వు నాకెందుకు చెప్పలేదు? అరణా ఎక్కువ్వందే కదల్టానికి వీల్లేదు" అని ఖచ్చితంగా 'క్కా కాలర్ పట్టుకున్నంత పనిచేసి ఓ్బులు వసూలు చేసుకోవటం అన్నీ

ూస్తుంటే మతిపోయినంత పనయింది సాగర్‌కి.

అలాగే పనిపాటలు చేసుకుని బ్రతికే క్రింది తరగతి స్త్రీలను గురించి ఎన్నో దయనీయమైన థలు చదివేడు సాగర్. పాచి పనిచేసే ఆడది ని, కూలి పనిచేసే ఆడదిగాని యజమాని చేత బలాత్కరించబడని కథను యింతవరకు చదవలేదు సాగర్.

వాళ్ళను గురించి వ్రాసే ప్రతికథలోనూ పనిమనుషులు చాలా అందంగా వుంటారు. ిపవైన శరీరంగలవాళ్ళు. ఒక మగవాడు ందునా డబ్బున్న మగవాడు చెయ్యిపట్టుంటే చిగురుటాకులా గజగజ వణికిపోయే ాళ్ళు.

కాని అతనికి నిత్యజీవితంలో తారసపడే వాళ్లు అందుకు విరుద్ధంగా వున్నారు. క్కడో నూటికి కోటికి ఒకరుతప్ప అందమైన వాళ్ళు పనివాళ్ళలో ఎన్నడూ కనపడరు. స్త అందంగా వున్నారా వాళ్ళని మగవాడు ెయ్యిపట్టుకోనక్కర్లేదు, వాళ్ళే మగవాళ్ళను ెయ్యిపట్టుకుని సరసాలాడేంత చలాకీగా ుంటారు. యిష్టంలేని మొగాణ్ణి యీడ్చి తన్నల గుండెధైర్యం, జబ్బబలం మధ్యతరగతి, తరగతి స్త్రీలలోకంటె క్రింది తరగతి ్త్రీలలోనే ఎక్కువగా కనపడతయ్. ఐనా చయితలెప్పుడూ వాళ్ళని అబలలుగా, బేలగా ఎందుకు చిత్రిస్తారో అర్ధమయ్యేదికాదు సాగర్‌కి.

ఓసారి వాళ్ళింట్లో ఓ పనిమనిషి చేరింది. యసులో వున్న పిల్ల. అప్పుడే ఆమెకు పెళ్ళవటమూ, మొగుడు విడిచిపెట్టటమూ కూడా జరిగిపోయినయ్‌ట.

ఆమె కథ విని యింట్లో వాళ్ళందరితోపాటు సాగర్ కూడా ఎంతో సానుభూతి చూపి, మామూలుగా పనిమనుషులందరికీ యిచ్చే డబ్బుకన్న ఓ అయిదురూపాయ లెక్కువ యిచ్చి చేర్చుకున్నారు.

ఇంట్లో ఎదిగిన కుర్రవాళ్ళు సాగర్, సాగర్ అన్నకూడా వున్నారు. అలాటి యింట్లో చేరిన పనిమనిషి కథల్లో అయితే మూడోరోజు రాత్రి కల్లా బలాత్కరింపబడేదే. పైగా ఆమె అందంగా కూడా వుంది. "ఇలాటి వాళ్ళను గురించే కాబోలు అలాటి కథలు వ్రాస్తారు" అనుకున్నాడు సాగర్.

వారంరోజులు గడిచేక ఆమె ప్రవర్తన

విపరీతంగా తోచింది సాగర్‌కి. ఇల్లుదో్చే టప్పుడు పమిట జార్చటం, స ర్‌గాని, అన్నయ్యగాని వున్నప్పుడు వా ళ్ళల్లోకి కవ్వింపుగా చూస్తూ నవ్వటం, యిం కి వాళ్ళ కోసం వచ్చే కుర్రకారు స్నేహితుల చూస్తూ వయ్యారా లొలకబొయ్యటం యివి చూసి యింట్లో వాళ్ళంతా కలవరపడి పోరె ు.

ఓరోజు సాగర్ ఒంటరిగా గదిలో కూర్చుని చదువుకుంటుంటే మీదపడి కావలిం సన్నంత పనిచేసింది. దాంతో హడలెత్తి వ న్నాడే ఆ పనిమనిషిని తీసేయించేడు సాగర్.

ఆమె వెళ్ళిన తరువాత రెండ రోజులకు ఒక చిన్న స్టీలుగిన్నె మాయమవట కూడా గమనించేరు.

ఆ తరువాత కొన్నాళ్లకు వాళ్ళ రా వీళ్ళ ద్వారా ఆ పనిమనిషిని గురించి గా విష యాలు తెలిసినయ్. ఆమె ఏ యింట్లో నిచేసినా వెలరోజులుకన్న ఎక్కువ పని చె ్యదు. ఆ వెలరోజుల్లో వీలైతే యింట్లో న మగ వాళ్ల బలహీనతలతో ఆటలాడి కోరి తీర్చు కోవటం. అది సాధ్యం కాకపోతే గిన్నో, చెంబో ఎత్తుకుపోవటం- ఆమెకు వాటేట!

ఇంతవరకూ సాగర్ ఆదర్శాల, అను భవాలకు పొంతనలేకుండా కనపడి వ్యక్తు లందరూ ఆర్థికంగా వెనకబడిన వ్యక్తులే! అందువల్ల పొట్టకూటికోసం వా అమా నుషంగా ప్రవర్తించటం జరిగి వుం డచ్చునని సరిపెట్టుకోవటానికి ప్రయత్నించేడు సాగర్.

మరో విషయంలో కూడా సా ్ ఆలో చనలు తల్లక్రిందులవటం జరిగింది.

స్త్రీ జాతిమీద సాగర్‌కి ఎం గౌరవ భావం ఉంది. సృష్ట్యాదినుండి ఏ ది సంద ర్భాలలోనో తప్ప స్త్రీలకు సంఘం ల్ల పురు షుడివల్ల ఉపకారంకన్న అపకార ఎక్కువ జరిగిందనీ, ఎంతో అభివృద్ధిచెందిన దేశాలలో కూడా బాగా చదువుకుని వున్నతో ్యగాలలో వున్న స్త్రీలకు కూడా లభించ లసినంత గౌరవం, ఆదరణ లభించటం లేద నమ్మేవా ళ్ళల్లో సాగర్ కూడా ఒకడు.

కాని అన్నయ్య పెళ్ళయినాక నికి స్త్రీల మీదగల అభిప్రాయాలలో మార్పు సాగింది. సాగర్ వదిన శాంత పెద్దగా చదు కోలేదు. అందం కూడా అంతంత మాత్రమే అయినా అహంకారానికి తక్కువేం లేదు.

కాపురానికి వచ్చిన దగ్గరనుండీ న మాటే నెగ్గాలనీ యింట్లో అందరూ తన అడుగులకు మడుగు లొత్తాలనీ అన్నట్లు మాట్లాడేది. అన్నయ్య జీతంలో ఒక్కపైసా కూడా ఇంట్లో యివ్వనిచ్చేదికాదు. ఆమె ఎందుకలా ప్రవర్తిస్తుందో అర్థమయ్యేదికాదు.

అలాగే పక్కింటి మీనాక్షి మొగుడు ఎంతో సౌమ్యుడు. మీనాక్షి చాలా అందంగా వుండేది. భర్త ఆమెనెంతో అపురూపంగా చూసుకునేవాడు. చేస్తున్నది గుమాస్తా వుద్యోగమే అయినా వున్నంతలో ఏ లోటూ లేకుండా చూసుకునేవాడు. పైగా వేరింటి కాపరం కూడాను. ఐనా ఆమెకు భర్తలోపం లోటు కనిపించిందో యేమో ఓనాడు ఎదురింట్లో అద్దెకుంటున్న కాలేజీ కుర్రాడితో లేచిపోయింది.

అలాటి కేసులన్నీ చూసేక స్త్రీ జాతిమీదే అసహ్యం వేయసాగింది సాగర్‌కి. రచయితలు, ముఖ్యంగా రచయిత్రులు వర్ణించేటట్లు మగ వాళ్ళంతా దుర్మార్గులు కారు. సరికదా ఆడ వాళ్ళందరూ బేలలుకూడా కారు. వాళ్ళలోను ఈర్ష్య, క్రౌర్యం, వంచన మొదలైన దుష్ట లక్షణాలన్నీ ఉన్నాయని అనుభవ పూర్వకంగా తెలిసింది సాగర్‌కి.

ఐనా స్త్రీలను గురించి, వాళ్ళ సమస్యలను గురించి కథలెందుకు వ్రాస్తున్నారు- ఎందుకు వ్రాయాలి? అలా ఆలోచించటం ప్రారంభించేడు సాగర్.


తన ఆదర్శాలకూ, అనుభవంలో గ్రహించిన సత్యాలకూ ఎంతో వ్యత్యాసం వున్న మాట నిజమే! అంతమాత్రాన వెనకబడిన జాతులను, పేదవాళ్ళనీ, స్త్రీలనీ, బలహీన వర్గాలను అసహ్యించుకోవటం తగునా?

దోపిడీచేసే వర్గాలలో వున్నన్ని కుతంత్రాలు, మోసాలు ద్వేషాలు దోపిడీ చేయబడుతున్న వర్గాలలో కూడా వున్నమాట నిజమే! అలాటప్పుడు రచయితగాని, కళాకారుడుగాని, మానవతా దృక్పథంగల ఏ వ్యక్తయినాగాని ఎవరిని సమర్థించాలి?

''మనుషులందరూ చెడ్డవాళ్లే'' నని మానవ జాతి మొత్తాన్ని ద్వేషించాలా?

''అందరూ మంచివారే! పరిస్థితులే మనుషులను చెడ్డవాళ్ళని చేస్తాయి'' అని పరిస్థితులను నిందిస్తూ అందరితోనూ సరిపెట్టుకోవాలా?

అసలలా తటస్థంగా ఒకమనిషి వుండటం సాధ్యమేనా? అవసరం వచ్చినప్పుడు ఎవరిని



'వస్తువుల ధరలన్నీ 50% తగ్గించాం కాని సరుకు లేదు' R

సమర్థించాలి?

ఈ ప్రశ్నలు చాలారోజులు సాగర్‌ని వెంటాడినయ్. కొంతకాలం గడిచేక అతనో విషయాన్ని గ్రహించేడు. మంచివాళ్లు, చెడ్డ వాళ్లు అన్ని వర్గాలలోనూ ఎప్పుడూ వుంటారు. మంచిగాని చెడుగాని పరిస్థితులనుబట్టి కాదా స్వభావసిద్ధంగానే మనిషిలో వుంటుంది. అవి మానవ సహజమైన గుణాలే!

కాని ఏదో ఒకవర్గాన్ని, మనిషిని సమర్థించ వలసి వచ్చినప్పుడు బలవంతునికన్న బలహీన మైన వానిని, దోపిడీ చేసే వాడికన్న చేయబడే వాడిని సమర్థించటమే మానవత్వం.

భారతయుద్ధంలో తప్పొప్పులు ఇరు పక్షాలలోను సరిసమానంగానే జరిగినయ్. ఐనా కృష్ణుడు పాండవ పక్షపాతి అవటానికి కారణం పాండవులు సర్వస్వాన్నీ కోల్పోయి అడవులపాలై నానా బాధలుపడటం, కౌరవులు అధికారంలో ఉండటమూనే. అలాగే రావణుడు ఎంత విష్ణుపరుడైనా, ఎంత బలవంతుడు, సద్గుణ సంపన్నుడూ అయినా పరపురుషుని భార్యనెత్తుకు వచ్చినవాడు. గౌరవాన్నీ, భార్యనీ పోగొట్టుకున్నవాడు రాముడు. అందుకే సీతను నిండు చూలాలుగా అడవులకు పంపినా, వాలిని చంపటంలో యుద్ధ ధర్మాన్నతిక్రమించినా రావణుడి మీదకన్న రాముడిమీదనే ప్రజలకు సానుభూతి. ప్రేమ వుంటాయి.

కాబట్టి దారిద్ర్యంవల్లగాని, చిత్తచాంచల్యం వల్లగాని ఎన్ని తప్పులు చేసినా ఆ తప్పులు చేయని బలవంతులకన్న, బలహీనులను సమర్థించటమే ఆదర్శప్రాయమని నిర్ధారించుకు వచ్చేడు సాగర్.

★